


Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శనివారం 25-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## నీట్ పరీక్షలపై రాజకీయాలు మానుకోవాలి

**–బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్**



**ఆత్మకూరు(ఎం),జూలై24/క్రైమ్ మిర్రర్:** నీట్ పరీక్షల అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించకుండా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ పరీక్షల ముసుగులో కాంగ్రెస్ పార్టీతో పాటు కొన్ని ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని, దేశ ప్రజలు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది రాజకీయ పార్టీలు, కమ్యూనిస్టు వర్గాలు దేశంలో విభజనాత్మక వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఆర్టికల్ 370, ఆర్ఎస్ఎస్ వంటి అంశాలను నీట్ పరీక్షలతో ముడిపెట్టడం సరైంది కాదని, సనాతన ధర్మానికి, ఆర్ఎస్ఎస్‌కు, నీట్ పరీక్షలకు మధ్య సంబంధం ఏమిటో ప్రజలకు వివరించాలని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును రాజకీయ ప్రయోజనాల కోసం పణంగా పెట్టడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్న ఆయన, దేశ ప్రయోజనాల విషయంలో భారతీయ జనతా పార్టీ రాజీపడదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొంటూ, రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్య పరిధిలో ఉండాలని, వ్యక్తిగత దూషణలు మరియు విభజనాత్మక రాజకీయాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

## వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలే మేలు!

**ఎల్‌నినో ప్రభావంతో మండలంలో తీవ్ర వర్షపాత లోటు**

**రైతులు నీటిని పొదుపుగా వినియోగించి ఆరుతడి పంటల సాగు చేపట్టాలి**

**వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ముప్పిడి.అశోక్ కుమార్**

2లో






పరిగి(వికారాబాద్): వికారాబాద్ జిల్లాలో వర్షాలు అంతంత మాత్రంగానే ఉండడంతో ఇప్పటి వరకు సగం మాత్రమే సాగు చేశారు. వర్షాలు కురిస్తే మిగతా పంటలు సాగు చేయాలని రైతులు ఎదురుచూస్తున్నారు. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు, ఎరువుల తయారీకి అవసరమైన ముడిపదార్థాల దిగుమతి ఖర్చులు పెరగడం, సరఫరా నిలిచిపోయిందని సాకులు చెప్పి మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో పలుచోట్ల డీఏపీ, యూరియా నిల్వలు లేక రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. డీఏపీ ఒక్కో బస్తాకు రూ. 1,350 ఎమార్పీ ఉంటే రూ. 1,700 నుంచి రూ. 2,000 వరకు విక్రయిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. యూరియా బస్తా రూ. 266కు అమ్మాల్సి ఉండగా రూ. 400కు విక్రయిస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువులు రకాలను బట్టి రూ. 1,200 నుంచి

**ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక ఆందోళన చెందుతున్న రైతులకు ఎరువుల ధరలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వం ధరలు పెంచడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం సాగు చేసిన పంటలకు యూరియా, సాగు చేయాల్సిన పంటలకు డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల అవసరం ఉంది. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు ఎమ్మార్పీ కంటే ఎడా,పెడా పెంచి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వానాకాలం సాధారణ సాగు విస్తీర్ణం 5,90,375 ఎకరాలు ఉండగా, ఇప్పటి వరకు 2,70,199 ఎకరాల్లో పంటలు సాగు చేశారు.**

మిగతా 2లో

# బీజేపీ–కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట

**సంస్థాన్ నారాయణపురం, జూలై 23(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుని కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తూ, భారతదేశాన్ని ప్రపంచ వేదికపై గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. ఢిల్లీలోని పార్లమెంట్ సమీపంలో నిరసన చేపడతామని ప్రకటించి, అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్దకు వెళ్లి నిరసన చేపట్టడాన్ని నిరసిస్తూ, సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. రాజకీయ విభేదాలు ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, హింస, తోపులాటలు, ఉద్రిక్తతలకు ఎలాంటి స్థానం లేదని ఆయన అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ,



శాంతియుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఘటనలు పునరావృతమైతే, ప్రజాస్వామ్యబద్ధంగా చట్టపరమైన మార్గాల్లో భారతీయ జనతా పార్టీ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమని, రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అప్పుల భారం తాళలేక హమాలీ కార్మికుడు ఆత్మహత్య

**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్, జూలై 24:** వ్యవసాయానికి సంబంధించిన రూ.20 లక్షల అప్పుల భారాన్ని తట్టుకోలేక ఓ హమాలీ కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జనగాం జిల్లా చిల్పూర్ మండలం కృష్ణాజిగూడెం గ్రామానికి చెందిన కవటి రాజు కుమార్ (45) వ్యవసాయ నష్టాల కారణంగా సుమారు రూ.20 లక్షల అప్పుల్లో కూరుకుపోయాడు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కుటుంబంతో కలిసి ఎల్బీనగర్ పరిధిలోని మన్సూరాబాద్ వినాయక్ నగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. హమాలీ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రెండు రోజుల క్రితం అతని భార్య కవటి స్వప్న తన ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లగా, ఈ నెల 23న మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో రాజు కుమార్ ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. మృతుడి భార్య శుక్రవారం ఎల్బీనగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. తన భర్త అప్పుల భారాన్ని తట్టుకోలేకే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని, మరణంపై తమకు ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు క్రైం నం. 980/2026 కింద బి.ఎన్.ఎస్.ఎస్. సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలే మేలు!

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడీ. అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం రోజు ఆత్మకూరు (ఎం)మండలంలోని రాఘావపురం గ్రామపంచాయతీ ఆవరణంలో రైతులకు ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ మండలంలో ఈ పంటకాలంలో సాధారణంగా కురిసే వర్షాలకు బదులు లోటు వర్షపాతం నమోదుకావడం జరిగింది. ఈ పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను అత్యంత పొదుపుగా వినియోగిస్తూ సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఒక ఎకరం వరి పంటకు వినియోగించే నీటితో మూడు నుంచి నాలుగు ఎకరాల వరకు ఆరుతడి పంటలను సాగు చేయవచ్చని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎరుకల.యతీశ్వర్, వార్డ్ సభ్యులు,గ్రామ కార్యదర్శి, రైతులు పురుషోత్తం,నయిమ్, నర్సింహారెడ్డి, జాఫర్, ఆనంద్,బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్

**క్రైమ్ మిర్రం,శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండలంలోని పర్వేద గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) ప్రక్రియను గ్రామపంచాయతీ సర్పంచ్ సురేందర్ గౌడ్ పరిశీలించారు. ఈ



సందర్భంగా బూత్‌ను సందర్శించిన సర్పంచ్ సురేందర్ గౌడ్ బీఎల్ఓలతో మాట్లాడి, ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలను నమోదు చేయాలని, ఎవరూ మిగిలిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అలాగే ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో భాగంగా ఇంటింటికీ మొక్కల పంపిణీ

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పర్వేద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పర్వేద గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, "స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనానికి చెట్లు ఎంతో అవసరం. ప్రతి కుటుంబం కనీసం ఐదు మొక్కలను నాటి సంరక్షించి పచ్చని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి" అని పిలుపునిచ్చారు. గ్రామాన్ని హరితవనంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మొక్కలను స్వీకరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించి భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించాలని సర్పంచ్ కోరారు.



# ఎరువు.. బరువు... ఒక్కసారిగా ధరలకు రెక్కలు

రూ.2,000ల వరకు ధర ఉంది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వ ధరలను పెంచింది. ఒక్కో బస్తాను రూ.125ల నుంచి రూ.650ల వరకు పెంచింది. కాంప్లెక్స్ ఎరువులు పెంచకముందు బస్తాకు రూ.400 నుంచి రూ.600 వరకు విక్రయిస్తున్నారు. అయితే ధరలు పెంచిన తర్వాత 20:20:0:13 రూ.3వేలకు విక్రయిస్తున్నారని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 5.9లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేస్తారని అంచనా. అందుకు అన్ని రకాల ఎరువులు 1,13,851 టన్నుల ఎరువుల అవసరమని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే ఇప్పటి వరకు మార్కెట్‌లో 40 శాతం ఎరువులు నిల్వలు కూడా లేవని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. రైతులకు ఎరువులు కావాలంటే ముందు యాప్‌లో నమోదు చేసుకోవాలి. అలా అయితేనే ఎరువులు దొరుకుతున్న పరిస్థితి. ఇందులోనూ రాజకీయ నేతల ప్రభావం ఉన్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు పలుకుబడి ఉన్న నేతలు చెప్పిన విధంగా నడుచుకోవడంతో అసలు రైతులు అవస్థలు పడుతున్నారు. రాజకీయ నాయకులు చెప్పిన సమయానికి యాప్‌లో నిల్వలు ఉంచి వారు బుకింగ్ చేసుకున్న తర్వాత మూసేస్తున్నారు. అప్పటికే ఆయా దుకాణాలకు కేటాయించిన ఎరువులు ఖాళీ అయిపోతున్నాయి. రైతులు బుక్ చేసుకుందానే లోపే నిమిషాల వ్యవధిలో ఖాళీ కావడంతో ఎరువుల కోసం నానా అవస్థలు పడుతున్నారు. సాగులో ఎరువుల వినియోగం ఏటేటా పెరుగుతోంది. ఎరువు బస్తా లేనిదే పంటలు పండవన్న భావనలో రైతులు ఉంటున్నా రు. ఎకరాకు గతేడాది మూడు బస్తాలు వేస్తే, ఈ సారి నాలుగు బస్తాలకు పెంచుతున్నారు. వానాకాలం ప్రారంభంలో కురిసిన వానలకు రైతులు పత్తి, కంది, మొక్కజొన్నఇతర పంటలు సాగు చేశారు. తడిలేక మొలకలు ఎండిపోతున్నాయి.



# నేలకొండపల్లి లో విద్యా సంస్థల బంద్ ప్రశాంతం...

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలోని గ్రామాల్లో విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది.నీట్ పేపర్ లీకేజీకీ వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు పిలుపు మేరకు యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ లో ఆయా పాఠశాల కు వెళ్లి బంద్ విజయవంతం చేయాలని కోరారు..ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఢీల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీ వివాదానికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు..అదే విధంగా విద్యార్థులకు తరుపున ప్రశ్నించే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు... కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.. కోనాయిగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటేశ్వర్లు చెరుకుపల్లి రాజేష్, మందడి నాగ శ్రీను, నరసింహారావు, కాస్తల నాగరాజు,కొత్తపల్లి నవీన్, కర్ల అశోక్,అనం వెంకట్ రెడ్డి,బోయిన కొండలు, వడ్లమూడి నరసయ్య, మేకల అర్జున్, తోట సురేష్, కుమ్మరి నాగమణి తదితరులు పాల్గొన్నారు. కోరుట్లగూడెంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు జెర్రీ పోతుల అంజనీ నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు...

## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం

**క్రైమ్ మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి:** రాష్ట్రంలోనికేజీవీబీలలో, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్షణ సిబ్బంది సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ద్వారా సమస్యల తీవ్రతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకపోవడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా టీఎస్ యుటిఎఫ్ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ పరమేశం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో చౌటుప్పల్ మండలంలో గల కేజీబీవీ పాఠశాలలో పని చేసే బోధన,బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్షణ సిబ్బంది నుండి రాసిన ఉత్తరాలను(గురువారం, శుక్రవారం )సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ, సమగ్ర శిక్షణలో పని చేస్తున్నటువంటి సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం, సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయాలని , మినిమం టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని,29 రోజుల సమ్మె కాలం వేతనం చెల్లించాలని, ఆరోగ్య పథకంలో వీరిని కూడా భాగ్యస్వామ్యం చేయాలని, కేర్ టేకర్ నియమించి రాత్రి విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల టిఎస్ యుటిఎఫ్ సీనియర్ సభ్యులు పి. జంగాచారీ ,కేజీవీబీ ఇంచార్జ్ ప్రమీల, టీచర్లు, ఎమ్మార్పీ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



# కలలు కనడానికి నగరాల్లో పుట్టాల్సిన అవసరం లేదు... వాటిని నిజం చేసుకోవడానికి పట్టుదల కృషి ఉంటే చాలు

- ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మాదాపురం గ్రామం నుంచి అంతరిక్ష రంగం వరకు
- విక్రమ్-1 విజయగాథలో ఖమ్మం యువ ఇంజినీర్
- మోర్తల నరేందర్ రెడ్డి పాత్ర ఖమ్మం జిల్లాకే గర్వకారణం



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం :** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మాదాపురం గ్రామానికి చెందిన యువ ఇంజినీర్ మోర్తల నరేందర్ రెడ్డి అంతరిక్ష రంగంలో తనదైన ముద్ర వేశారు. అత్యంత సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మాధ్యమంలో చదువుకున్న ఆయన నేడు భారత అంతరిక్ష చరిత్రలో మైలురాయిగా నిలిచిన విక్రమ్-1 రాకెట్ మిషన్‌లో సాంకేతిక బృందంలో భాగస్వామి కావడం ఖమ్మం జిల్లా ప్రజలకు గర్వకారణంగా మారింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి సాంకేతిక రంగాల్లో రాణించగలరనే విషయాన్ని తన జీవిత ప్రయాణంతో నిరూపించారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మాదాపురం గ్రామానికి చెందిన మోర్తల నరేందర్ రెడ్డి తండ్రి మోర్తల అమ్మిరెడ్డి దంపతులు (ఆదర్శ రైతు) సామాన్య వ్యవసాయ కుటుంబానికి చెందినవారు. వీరికి తొలి సంతానంగా నరేందర్ రెడ్డి. చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి, కొత్త విషయాలు తెలుసుకోవాలనే తపన, క్రమశిక్షణతో ముందుకు సాగే స్వభావం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. పాఠశాల విద్యలోనూ చురుకైన విద్యార్థిగా ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకునేవారు. మాదాపురం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు తెలుగు మాధ్యమంలో విద్యాభ్యాసం చేసిన ఆయన, అనంతరం ఖమ్మంలోని శ్రీ నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తర్వాత హైదరాబాద్‌లోని మహావీర్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పూర్తిచేశారు.

### ఏరోస్పేస్‌పై ఆసక్తే విజయానికి పునాది

మెకానికల్ ఇంజినీరింగ్‌తోనే ఆగిపోకుండా అంతరిక్ష సాంకేతిక రంగంపై ఆసక్తిని పెంచుకున్న నరేందర్ రెడ్డి, ఏరోస్పేస్ ఇంజినీరింగ్, ఏరోస్పేస్ టెక్నాలజీల్లో ప్రత్యేక సర్టిఫికేషన్లు పూర్తి చేశారు. రాకెట్ వ్యవస్థల రూపకల్పన, తయారీ, నాణ్యత ప్రమాణాలు, పరీక్షలపై ప్రత్యేక నైపుణ్యం సంపాదించి తన ప్రతిభతో ఏరోస్పేస్ రంగంలో అవకాశాన్ని సొంతం చేసుకున్నారు.

### విక్రమ్-1 మిషన్‌లో సాంకేతిక బాధ్యతలు

ప్రస్తుతం రాకెట్ డిజైన్, తయారీ, వెరిఫికేషన్ అండ్ వాలిడేషన్, టెస్టింగ్ వంటి అత్యంత కీలక సాంకేతిక ప్రక్రియల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాకెట్‌లోని పలు భాగాలు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాలను పరీక్షించడం, తయారీ నాణ్యతను నిర్ధారించడం, ప్రయోగానికి ముందు సాంకేతిక ధ్రువీకరణ ప్రక్రియల్లో భాగస్వామ్యం కావడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఇలాంటి బాధ్యతల్లో అత్యంత ఖచ్చితత్వం, సాంకేతిక నైపుణ్యం అవసరమవుతుంది. 2026 జూలై 18న విజయవంతంగా ప్రయోగించిన విక్రమ్-1 రాకెట్ భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. ఆ మిషన్‌లో నరేందర్ రెడ్డి సాంకేతిక బృందంలో భాగస్వామి కావడం మాదాపురం గ్రామంతో పాటు ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా మారింది. భారత యువ ఇంజినీర్ల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిన ఈ విజయగాథలో ఖమ్మం జిల్లాకు చెందిన యువకుడు భాగస్వామి కావడం విశేషంగా చెప్పుకోవచ్చు.

### తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు

“మా కుమారుడు ఈ స్థాయికి చేరుకోవడం మా కుటుంబానికే కాదు... మా గ్రామానికి, ఖమ్మం జిల్లాకే గర్వకారణం. రైతు కుటుంబంలో పుట్టి దేశం గర్వపడే అంతరిక్ష రంగంలో పనిచేయడం మా జీవితంలో అత్యంత ఆనందకరమైన విషయం” అని నరేందర్ రెడ్డి తల్లిదండ్రులు భావోద్వేగంతో చెబుతున్నారు. తమ కుమారుడి విజయాన్ని చూసి గ్రామస్థులు కూడా అభినందనలు తెలియజేస్తుండటం మరింత ఆనందాన్ని కలిగిస్తోందన్నారు.

### యువతకు స్ఫూర్తి

ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మాధ్యమంలో చదివిన ఒక గ్రామీణ విద్యార్థి, కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి, ప్రపంచ స్థాయి సాంకేతిక రంగంలో తన ప్రతిభను చాటడం నేటి యువతకు గొప్ప స్ఫూర్తి. విజయం సాధించడానికి నేపథ్యం కాదు... లక్ష్యం కృషి పట్టుదల ముఖ్యమని నరేందర్ రెడ్డి జీవితం మరోసారి నిరూపిస్తోంది. మాదాపురం నుంచి ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు అంతరిక్ష రంగం వరకు చేరడం ఖమ్మం జిల్లా యువతకు కొత్త ఆశయాలను, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తోంది.

## భారతీయ జనతా పార్టీ కొత్తపేట డివిజన్ ఉపాధ్యక్షుడిగా శివరాజ్ పాటిల్ నియామకం



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, జూలై 24:** భారతీయ జనతా పార్టీ కొత్తపేట డివిజన్ ఉపాధ్యక్షుడిగా సత్యనగర్ కాలనీకి చెందిన శివరాజ్ పాటిల్‌ను నియమించారు. ఈ సందర్భంగా కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్ ,శివరాజ్ పాటిల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పార్టీ, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నూతన ఉపాధ్యక్షుడికి సూచించారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ,శివరాజ్ పాటిల్‌ను అభినందించి పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు ఎలిమినేటి జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ కౌన్సిల్ సభ్యురాలు కాటా విజయ, కొత్తపేట డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మెరుగు వైజయంతి, డివిజన్ సెక్రటరీ ప్రదీప్ కుమార్, సీనియర్ అడ్వకేట్ సురేందర్, కాట రాజేష్ గౌడ్ (ఖన్నా) తదితరులు పాల్గొని నూతన ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# మైనార్టీ గురుకులంలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ విద్యార్థినీల కోసం ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 5 సీట్లు, ఎంపీసీ విభాగంలో 5 సీట్లు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 2 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థినీల కోసం ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో ఒక సీటు, ఎంపీసీలో ఒక సీటు ఖాళీగా ఉన్నట్లు వెల్లడించారు.దకళాశాలలో విద్యార్థినీలకు



నాణ్యమైన విద్యతో పాటు ఉచిత వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, వైద్య సదుపాయం కల్పిస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధనతో పాటు జేఈఈ, నీట్, ఈఏపీసెట్ తదితర పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఆమె, ఆసక్తి గల వారు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో నేరుగా కల్వకుర్తి మైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో హాజరై ప్రవేశం పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7207998974 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# షాబాద్‌లో బీజేపీ నిరసన.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించే ప్రయత్నాలకు నిరసనగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఆందోళనలో భాగంగా కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కొంతసేపు ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ, నీట్ పరీక్ష అంశంపై జరుగుతున్న నిరసనల వెనుక దేశ వ్యతిరేక శక్తులు ఉన్నాయని ఆరోపించారు. అలాంటి శక్తులకు కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీలు మద్దతు ఇస్తున్నాయని విమర్శించారు. నీట్ నిరసనల్లో విద్యార్థి సంఘాల కంటే దేశ వ్యతిరేక శక్తులే ఎక్కువగా పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణలో పదో తరగతి తెలుగు ప్రశ్నాపత్రం లీక్ ఘటన జరిగినప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని ఆరోపిస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే



రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ఆందోళన కొనసాగుతుండగా పోలీసులు బీజేపీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని షాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు మద్దూరి మానయ్య, జిల్లా యువ నాయకుడు తాళ్ల నవీన్ గౌడ్, రాజీవ్ రెడ్డి, కూతురు మహేందర్, కిరణ్ కుమార్, మహేందర్, రాము, రమేష్, మహేష్, విష్ణు, రవి, శివ, విజయ్, వినయ్, రాధాకృష్ణ, మల్లికార్జున్, వివేక్, మల్లేష్, శివరాజ్, సందీప్, మాధవాచారి, నర్సిములు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** దేశవ్యాప్త నీట్ పరీక్ష లీక్, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జీ, లోక్ సభ ప్రతి పక్ష నాయకుడు రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మంగపేటలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు శాంతియుత నిరసన ర్యాలీ, ధర్నా చేపట్టారు. తెలంగాణ సెంటర్ నుండి వై జంక్షన్ వరకు అక్కడ నుండి తిరిగి తెలంగాణ సెంటర్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి తెలంగాణ సెంటర్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.అనంతరం మండల అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న రాహుల్ గాంధీ పేద,మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారని తెలిపారు.విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అమాయక విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని విమర్శించారు.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే



రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని,విద్యార్థులపై లాఠీచార్జి చేయడం,విద్యార్థులనే దోషులుగా చిత్రీకరించడం అత్యంత అమానుషమని పేర్కొన్నారు.శాంతియుత నిరసన ర్యాలీలో జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కల్వకుర్తిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి నియోజకవర్గంలో శుక్రవారం రోజు ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ శ్రీ సత్యం పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాసేవే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వృద్ధులకు దుప్పట్లు,పండ్లు పంపిణి



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని రాజుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ములుగు జిల్లా మాజీ యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యడ్లపల్లి నర్సింహారావు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు,పండ్లు పంపిణి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కేటిఆర్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు ఎన్నో జరుపు కోవాలని,రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఉన్నత పదవుల్లో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ గ్రామకమిటీ అధ్యక్షుడు చదలవాడ సాంబశివరావు,మండల సీనియర్ నాయకులు పోదా వెంకట్రావు,కర్రి శ్రీను,ఎస్డి హుస్సేన్,ఎస్కే కౌసర్ పాషా ,కుమారస్వామి రెడ్డి యూత్ నాయకులు కర్రీ రామ్మోహన్,గోగుర్లమూడి తంబి,మండల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఘనంగా కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు

**మునుగోడు 24 :** మునుగోడు మండల కేంద్రంలో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు మండల అధ్యక్షుడు మందుల సత్యం ఆధ్వర్యములో ఘనంగా జరుపుకున్నారు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు..రాబోయే రోజుల్లో కెటిఆర్ సీఎం కావాలని కోరారు..సర్పంచులు నకిరేకంటి మురళికృష్ణ,నన్నూరి భూపతిరెడ్డి,జంగిలి సాంబయ్య, పొలగొని సైదులు,మారగోని అంజయ్య గౌడ్,పగిల్ల సతీష్,యడవల్లి సురేష్ కుమార్, ఈద శరత్ బాబు,దుబ్బ రాజశేఖర్,బండారు శ్రీనివాస్,పందుల రాజేష్,ధోటి కరుణాకర్,పందుల అంజి,గుర్రాల సురేష్,వివిధ గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్) :** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ, వారికి మద్దతు తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యూఐ నాయకులు పవన్ కళ్యాణ్, దర్శన్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షలను నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, నిరసన తెలిపిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు కుమార్, మణిదీప్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, యువతపై కేంద్రం మొండి వైఖరి వీడాలి

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న అణచివేత, దమనకాండను నిరసిస్తూ బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసనలు చేపట్టడం ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. అలాంటి నిరసనలను అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను బలప్రయోగంతో అణచివేయకుండా, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్‌వీ నాయకులు, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలి

**ఎన్యూమరేషన్ ఫారం నింపి గడువులోగా సమర్పించాలి**

**బీఎల్ఏ, బీఎల్వోలు చురుకుగా పనిచేయాలి...**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్లక్ష్యం చేయొద్దని, గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు నింపి సమర్పించి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. బీఎల్ఏలు, బీఎల్వోలు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని ఆదేశించారు. కొల్లాపూర్ పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను శుక్రవారం మంత్రి స్వయంగా పరిశీలించారు. వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సందర్శించి, ఓటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఫారాల పంపిణీ, స్వీకరణ, నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి వార్డు, గ్రామంలోని బీఎల్ఏలు, బీఎల్వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్హులైన స్థానిక ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పారదర్శకమైన ఓటరు నమోదు ప్రక్రియలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన సమీక్షలో బీఎల్ఏలు, బీఎల్వోల పనితీరును మంత్రి పరిశీలించారు. ఫారాల పంపిణీ సజావుగా జరుగుతోందా.. నింపిన ఫారాలను సకాలంలో తిరిగి సేకరిస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. డిజిటలైజేషన్‌లో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా ఆపరేటర్లతో అత్యంత జాగ్రత్తగా పని చేయించాలని సూచించారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను వెంటనే డిజిటలైజ్ చేయాలని, ఫారాలు నింపడంలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించి అవసరమైన సహాయం అందించాలని బీఎల్వోలకు ఆదేశించారు. ఇళ్ల వద్ద అందుబాటులో లేని ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు సేకరించి ఫారాలు అందజేయాలని సూచించారు. బీఎల్వోలకు కేటాయించిన పరిధిలో అందుబాటులో లేని ఓటర్ల వివరాలను వెంటనే సూపర్వైజర్ల దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి ఆదేశించారు.

# పాఠశాల నిర్మాణం పనులు నాణ్యతగా వేగవంతంగా చేపట్టాలి



జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** నాగర్‌కర్నూలు నియోజకవర్గంలోని తూడుకుర్తి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను పురోగతిని ప్రస్తుతం కొనసాగుతున్న పనులను పరిశీలించిన వారు, చేపడుతున్న పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలు, పూర్తి స్థాయి మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డితో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల భవన సముదాయంలోని విద్యార్థుల తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, వంటశాల, పరిపాలనా విభాగం, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతులు, అంతర్గత రహదారులు, విద్యుత్ సౌకర్యాలు, ప్రహరీ గోడ తదితర నిర్మాణ పనులను వివరాలతో ప్రభుత్వం రూపొందించిన మ్యాపును పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్నాయా లేదా అనే అంశాలను స్వయంగా పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ... గురుకుల విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్యాసంస్థలను నిర్మిస్తోందన్నారు. నిర్మాణంలో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి పనిని ఇంజినీరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పట్టణ స్థాయి విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తోందన్నారు. తూడుకుర్తిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల భవనం పూర్తయిన తర్వాత విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అన్ని వసతులు ఒకేచోట లభిస్తాయని. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం అధికారులు నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, పూర్తయిన పనులు, మిగిలిన పనులు, వాటి పూర్తి గడువు తదితర అంశాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీకి వివరించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను కూడా వారి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఆర్డీవో అర్చన, తాహసిల్దార్ తబితా రాణి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఘటనను ఖండిస్తూ హైదరాబాద్‌లో బీఆర్ఎస్వీ నిరసన

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, జూలై 24:** ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన అణచివేతను ఖండిస్తూ, వారి న్యాయమైన పోరాటానికి మద్దతుగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్.బి.నగర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా ఇందిరా పార్క్‌కు చేరుకుని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరిస్తూ అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి, ముఖ్యంగా




విద్యార్థులు, యువతకు తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తపరిచే రాజ్యాంగబద్ధమైన హక్కు ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత తమ హక్కుల కోసం చేపట్టే శాంతియుత నిరసనలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువతకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# యూనిఫాంల తయారీలో నాగర్‌కర్నూలు జిల్లా టాప్ అభినందించిన సీఎస్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, వివిధ సంక్షేమ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన రెండు జతల ఏకరూప దుస్తులను నిర్ణీత గడువులోగా అందజేయడంతో పాటు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి కార్యాచరణను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాంల కుట్టింపు పురోగతి, వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు, రైతులకు అందించాల్సిన సాంకేతిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ......ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రెండు జతల యూనిఫాంలు అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. యూనిఫాంల తయారీ, కుట్టింపు, నాణ్యత పరిశీలన, పంపిణీ వంటి అన్ని దశలను నిర్దేశిత ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా ఆగస్టు 25వ తేదీలోగా పంపిణీ పూర్తిచేయాలని స్పష్టం చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాంల కుట్టింపు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలు కూడా సకాలంలో నెరవేరేలా చూడాలని సూచించారు. యూనిఫాంల తయారీలో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, విద్యార్థులకు సరైన కొలతలతో, మెరుగైన వస్త్రాలతో యూనిఫాంలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూలు జిల్లాలో యూనిఫాంల తయారీ, పంపిణీ కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్న తీరును రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రత్యేకంగా అభినందించారు. కేజీబీవీ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంల పంపిణీతో పాటు మహిళా సంఘాల ద్వారా యూనిఫాంల కుట్టింపు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌ను ప్రశంసించారు. రాష్ట్ర స్థాయిలో యూనిఫాంల తయారీ కార్యక్రమంలో నాగర్‌కర్నూలు జిల్లా ముందంజలో ఉండడం అభినందనీయమని పేర్కొంటూ, ఇదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని



ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు కూడా నిర్ణీత గడువులోగా యూనిఫాంలు అందజేయాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., జిల్లాలో మొత్తం 923 ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు తదితర ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న 81,174 మంది విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులను అందించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాంల కుట్టింపు పనులు వేగంగా కొనసాగుతున్నాయని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ తయారీ జరుగుతోందన్నారు. ఆగస్టు 10వ తేదీలోగా ప్రతి విద్యార్థికి మొదటి జత యూనిఫాంను అందజేసి, ఆగస్టు 25వ తేదీలోగా రెండో జత యూనిఫాం పంపిణీని పూర్తిచేసేలా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ప్రతి విద్యార్థికి సమయానికి యూనిఫాం అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోందని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించి జిల్లాలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 30వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ, పంటల ఎంపిక, మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ, ఉద్యాన, భూగర్భ జల, గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో రైతులకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక సూచనలు, క్షేత్రస్థాయి సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ చిన్న ఓబులేసు, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, హార్టికల్చర్ అధికారి వెంకటేశం, భూగర్భ జలశాఖ అధికారి దివ్యతేజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం లో సాయి నాథుడికి కొత్త నోటులతో అలంకరణ

-పూర్ణాహుతి అన్నంతో అభిషేకం సుదర్శన్ హోమం పంచమృతంతో అభిషేకలు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం :** ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో బాబా వారికి అన్నంతో అభిషేకం మరియు కనకాభిషేకం , చండీ హోమం జరిగింది . అదేవిధంగా బాబా వారి మందిరంలో గత నాలుగు రోజులుగా లక్ష్మీ గణపతి హోమం ఆంజనేయ హోమం సుదర్శన్ హోమం లు జరిగాయి.చివరి హోమం చండీ హోమం మరియు పూర్ణాహుతి జరిగింది.108 యజ్ఞ కలశాలతో పంచమృతంతో అభిషేకలు జరిగింది.బాబా వారిని కొత్త నోటులతో అలంకరించారు.ఈ కార్యక్రమానికి షిరిడి సాయి మందిరం చైర్మన్ శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు సెక్రటరీ శ్రీ అరవపల్లి నిరంజన్ పొట్టి ప్రసాద్ కురువెళ్ల జగన్మోహన్రావు కాకరపర్తి సూర్యనారాయణ వేములపల్లి శ్రీనివాసరావు వేములపల్లి నరేష్ గన్నవరపు నాగేశ్వరరావు కుసుమ శ్రీనివాసరావు హనుమంతరావు,నూనె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఆశ్రమ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 50వ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా చైతన్యపురి లోని ఆదర్శ బాల బాలికల ఆశ్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో 50 మంది బాల బాలికలకు గొడుగులు, పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్సిల్ కిట్స్ పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థులతో కలసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ ఢిల్లీ లో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్ కు నిరసనగా కేటీఆర్ ఈ పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండడం గొప్ప ఆలోచన అని అన్నారు. కేటీఆర్ పిలుపు మేరకు అనాధ ఆశ్రమంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో కేటీఆర్ నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య పూరి డివిజన్ కి చెందిన అజయ్ కుమార్, యాదగిరి ముదిరాజ్, కడియం మోహన్, రవి యాదవ్, రాకేష్, సాయి యాదవ్, తొట శ్రీనివాస్ యాదవ్ కె. వి స్వామి, పోలీస్ శ్రీను, శ్రవణ్, లక్కీ, సాయి ప్రసాద్ రమేష్, గణేష్ మహేష్ గన్ని అసిఫ్ టోని, ప్రవీణ్ మరియు ఉద్యమకారులు, యువకులు పాల్గొన్నారు.





## కేటీఆర్ జన్మదినం సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాథ చిన్నారులకు అల్పాహార సేవ

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ , జూలై 24:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అనాథ చిన్నారుల పాఠశాలలో అల్పాహార సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది చిన్నారులకు అల్పాహారం అందజేశారు. చిన్నారులు తృప్తిగా అల్పాహారం స్వీకరించి, కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్‌తో పాటు సమితి అధికారులు, సభ్యులు పాల్గొన్నారు. వారు కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. "మానవ సేవే మాధవ సేవ" అనే లక్ష్యంతో కృష్ణ గోపాల్ సేవా సమితి ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని సమితి ప్రతినిధులు తెలిపారు.

## సర్ ప్రక్రియను పర్యవేక్షించిన చిగిరింత నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ లో జరుగుతున్న సర్ ప్రక్రియను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి. డివిజన్ పరిశీలకులుగా విచ్చేసిన సురేష్ రెడ్డితో పాటు డివిజన్ లో జరుగుతున్న సర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు నిరుడు శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిగిరింత దయాసాగర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, గొరిగే శ్రీశైలం, ఇక్కే శ్రీను, బద్దం రాము గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే కొండల్, సంరెడ్డి మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఎస్పీ సంకీర్త్ సీరియస్..!!

- ఎస్పీ ఆదేశాలతో సీసీఎస్ పోలీసుల ప్రత్యేక చర్యలు
- నగదు, ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం
- జూదానికి పాల్పడేవారిపై ఉపేక్ష లేదన్న జిల్లా ఎస్పీ



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకాని గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై జిల్లా సీసీఎస్ పోలీసులు శుక్రవారం ఆకస్మికంగా దాడి నిర్వహించి 8 మంది నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.5,430 నగదు, 3 ద్విచక్ర వాహనాలు, 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దాడి సమయంలో మరో నిందితుడు పోలీసులను గమనించి అక్కడి నుంచి పరారయ్యాడు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో ఈ దాడి చేపట్టారు. కాటారం మండలంలోని చింతకాని గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు పక్కా ప్రణాళికతో అక్కడికి చేరుకుని ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాటలో పాల్గొంటున్న 8 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న నగదు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దాడి సందర్భంగా ఒక నిందితుడు పోలీసులను గమనించి పరారైనట్లు అధికారులు తెలిపారు. అతడిని గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. అరెస్టు చేసిన నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం కాటారం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో జూదం, పేకాట, గంజా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు తమ గ్రామాలు, కాలనీలు, పరిసర ప్రాంతాల్లో పేకాట, జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100 ద్వారా సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులను మోసం చేస్తే దేశానికి మోసం చేసినట్టే: వల్లపు శుభాన్ యాదవ్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంధ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకరంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం పరీక్షలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని దీనివలన విద్యార్థుల మానసిక ఒత్తిడిలోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పేపర్ లీక్ చేసిన దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి విద్యార్థులకు ఉచితంగా రీ ఎగ్జామ్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని విద్యార్థులను మోసం చేస్తే దేశానికి మోసం చేసినట్టే అని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు విద్యార్థుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జగన్, బడుంగ్పేట్ డివిజన్ అధ్యక్షులు అశోక్, మహేశ్వరం సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్ గౌడ్, లింగారెడ్డి, శివ, కుమార్, అరవింద్, రజినీకాంత్, నర్సింగ్, మాణిక్యంత, నాగరాజు, శ్రీకాంత్, ఎన్ఎస్యుఐ దీక్షిత్, మరియు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ టీమ్ పాల్గొంటున్నారు.

## డ్రై డే పాటిస్తే డెంగ్యూ, మలేరియాను నివారించొచ్చు: డాక్టర్ కళ్యాణి

- ముకునూర్ గ్రామంలో డ్రై డే కార్యక్రమం
- జ్వర బాధితులకు రక్త పరీక్షలు, ఆర్‌డీటీ టెస్టులు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్, పలిమెల సంయుక్త మండలాల పరిధిలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే (పొడి దినం) కార్యక్రమాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కళ్యాణి ఆదేశాల మేరకు పలిమెల మండలంలోని ముకునూర్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వర బాధితులకు రక్త నమూనాలు సేకరించి, మలేరియా, డెంగ్యూ నిర్ధారణకు ఆర్‌డీటీ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ముకునూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి జి. అనూష ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీటి పాత్రలను శుభ్రం చేసుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులను నివారించేందుకు పరిశుభ్రత పాటించడం, జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్,శంకర్పల్లి:** శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1, 9, 10వ వార్డుల సింగాపురం గ్రామంలోని బూత్ నంబర్లు 54, 55, 56లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) ప్రక్రియను శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మడపతి చంద్రమౌళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు బీఎల్ఏలతో మాట్లాడి, ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ శ్వేత పాండురంగారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మడపతి చంద్రమౌళి, కౌన్సిలర్లు



ఆనంద్, గణేష్, గిరిజ శేఖర్, కాంగ్రెస్ నాయకుడు బాలకృష్ణ, బీఎల్ఏలు మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షున్ని కలిసిన నూతన అధ్యక్షులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జిహెచ్ఎంసి పరిధిలోని ప్రశాంతి హిల్స్ డివిజన్, మీర్పేట్ డివిజన్, జిల్లెలగూడ డివిజన్ లకు కాంగ్రెస్ పార్టీ నుండి నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం లు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డిని కలిసి పుష్పగుచ్చంతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసినా అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు, డివిజన్ అధ్యక్షులు పని చేయాలని పార్టీ శ్రేణులకు నిర్దేశించిన చల్ల నరసింహారెడ్డి.

## శేరిలింగంపల్లి లో ఓటర్ జాబితా పరిశీలన.



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఏమ్మెల్యే యువ నేత రవికుమార్ యాదవ్, శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్ ఆదేశాల మేరకు పాపిరెడ్డినగర్ లో సీనియర్ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఓటర్ జాబితా పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. బూత్ నెంబర్లు 181, 182, 170, 172, 176, 164, 165 పరిధిలోని బీ.ఎల్.ఓ లు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించారు. ఓటర్లు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డినగర్, రాజీవ్ గృహకల్ప, ఆరంభ్ టౌన్షిప్ కు చెందిన బీ.ఎల్. ఓ. లు మరియు సీనియర్ నాయకులు టి. నర్సింలు, వి. శ్రీనివాస్, విజయలక్ష్మి, అజయ్ కుమార్, బాలు, సుబ్బు, ఫిన్నీ బాబు, శ్యామ్ రాజు, మీనమ్మ, స్వప్న, రాజమణి, సుధ, ఎం.ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల వివక్ష పై పాత్రికేయులు పోరాటాలకు సిద్ధం కావాలి

### మహాసభ లో మామిడి సోమయ్య

**హైదరాబాద్( క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమంలో త్యాగాలకు సిద్దపడి పోరాడిన జర్నలిస్టులు పాలకుల వివక్ష కు, నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సహించరానిదని, పాలకుల నిర్లక్ష్యం, వివక్షపై రాబోయే రోజుల్లో పాత్రికేయుల పోరాటం తీవ్రతరం చేయాల్సి వస్తుందని అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నదని, జర్నలిస్టులకున్న ఏకైక సదుపాయం అయిన రైల్వే చార్జీలో 50 శాతం రాయితీని ఎత్తివేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలపై ఈనెల 27న “ఛలో పార్లమెంట్” కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేసి, రాబోయే రోజుల్లో సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధం కాదని, ఈ అపోహలతో జర్నలిస్టులు అయోమయంలో పడొద్దని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు విద్యా వెంకట్, ఎర్ర యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి,హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర యాకయ్య, ఉపాధ్యక్షుడిగా బొమ్మ గోపి,ప్రధాన కార్యదర్శిగా అంజిబాబు,సంయుక్త కార్యదర్శి గా నాగార్జున,కోశాధికారి గా షబ్బీర్, కార్యవర్గ సభ్యులుగా నాగరాజు గౌడ్,సైదులు, శ్యాం సుందర్,జే. నవీన్, సుజాత, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మహేందర్ తదితరులు ఎన్నికయ్యారు.



# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో గోరింటాకు వేడుకలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం గోరింటాకు సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మన సంప్రదాయాలు, వాటి వెనుక ఉన్న వైజ్ఞానిక విశేషాలను విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు. విద్యార్థినులు, ఈ సంబరాలలో ఉపాధ్యాయినులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులకు సహజ సిద్ధమైన గోరింటాకును అలంకరిస్తూ ఆషాడ మాసపు పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకును గౌరీదేవి అనుగ్రహం, సౌభాగ్యానికి ప్రతీకగా గోరింటాకును భావిస్తారని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లను అరికట్టడానికి, శరీరంలో వేడిని తగ్గించడానికి గోరింటాకు సహజసిద్ధమైన ఔషధంగా పనిచేస్తుందని తెలిపారు. దీని వెనుక ఉన్న శాస్త్రీయతను వివరించారు. ప్రస్తుత కాలంలో రసాయన కోన్లకు దూరంగా ఉండి, ప్రకృతిసిద్ధమైన ఆచారాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పోకల దేవదాసు కు సన్మానం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పోకల దేవదాస్ అధికార ప్రతినిధి జిల్లా కాంగ్రెస్ నల్లగొండ గా నియమించినందున ఈరోజు ఆయనకు వారి అండాలు కు బొకే ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానం చేసిన 7వ వార్డ్ ప్రజలు, రిక్షా కార్మిక సంఘం అధ్యక్షుడు చిరుమర్తి బిక్షం, ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్స్ అధ్యక్షుడు జనగాం రాములు, కర్రె లింగస్వామి, జనగాం అనసూర్య,దేశపాక యాదమ్మ, చిత్రగంటి నాగరాజ్, కుక్కల దిలీప్ టిల్లు, పోకల చిన్న అశోక్, ముంబాయి మహేష్, చిత్రగంటి శ్రీను, పాల బాలకృష్ణ, కుక్కల సిద్దుమహేష్ బాబు, టోనీ, ఏర్పుల నితిన్, పిల్లి శ్రీధర్, చిత్రగంటి భరత్, పాల మధు సన్మానించినారు

